# సాక్ష్యం చెప్పని దానం

అయ్యగారి సుబ్బలక్ష్మి



అవ్వారకు రాని బిచ్చంలా అనవసరంగా వాన కురుస్తూంది. అది నిన్నటి సాయంత్రం చుట్టంలా వచ్చింది. ఎప్పటి మొక్కునో తీరుస్తున్నా నంటున్న దేవుడు అంతరిక్షంలో అరుస్తున్నాడు. తన వరాల మెరుపును చూపిస్తున్నాడు.

అందరికీ ఆ వాన విసుగ్గా ఉంది. ఆ కాస్త బ్రతుకూ బ్రతకనివ్వకుండా చేసిన దేవుణ్ణి తిడుతున్న బిచ్చగాని కోపంలా ఉంది. తనే రగిల్చిన ఆకలి మంటలు ఆర్పడానికి ఆ దేవుడు తొందరగా చల్లుతున్న వర్షం నీళ్ళలాగే ఉంది.

ఇంటికప్పు చిల్లుల్లోనుంచి పడుతున్న నీళ్ళను ఇల్లంతా తడవకుండా గోవిందయ్య చెంబూ, తప్పేలా చేరుస్తున్నాడు. ఆ మోత భరించలేక నాగులు అటూ, ఇటూ కదిలాడు. దుర్గమ్మ పొయ్యిమీది మూత లేని కుండనే తేరిపారి కళ్ళతో చూస్తూంది. పక్కనే చిన్నది రత్న పిల్లిని పొయ్యిలోంచి చెవులు పట్టుకుని లాగుతూ ఆడుతూంది.

నాగులు లేచి బయటికి వచ్చాడు. పొద్దున్న కాఫీ ఇప్పిస్తాడేమోనని వెళితే పోతురాజుగాడు ఆ మాటా ఈ మాటా చెప్పి, ఇచ్చిన డిటెక్టివ్ పుస్తకం 'అరుస్తే చంపేస్తా' అరగంటయింది చదవటం పూర్తయి. తన ఆకలిని మాత్రం చంపలేక పోయింది. మళ్ళీ సాయంత్రం దాకా ఆహారం కావాలి!

సెంటర్లో పోతురాజుగాడి 'ఆజా లైబ్రరీ'కి తాళం వేసి ఉంది. నాగులుకి ఇంటికి వెళ్ళడానికి కాళ్ళు రావడం లేదు. అక్కడే నిలబడి చూస్తున్నాడు. సగానికి పైగా తడిశాడు. పది పైసల బిళ్ళతో బీడీలు తీసుకుందామని హోటల్ బడ్డీ దగ్గరి కెళ్ళాడు. హోటల్లోంచి వచ్చే సువాసనలు ఆకలిని మరింత రేపాయి. వాన అలుపు తీర్చుకుంటున్నట్లు ఆగింది.

నాగులు అలవాటుగా సెంటరునుంచి అలా ట్రంక్‌రోడ్డు దాకా నడుద్దామని బయలుదేరాడు. ఏ చెట్టు కింద కూర్చున్నా వచ్చి పోయే మోటారుకార్ల మోతలో సాయంత్రం దాకా కాలం గడుస్తుంది. కాకపోతే పుస్తకం ఎలాగూ ఉంది. విసుగైనా మళ్ళీ చదవచ్చు. నాగులు చెట్టు కింద కూర్చున్నాడు. చెట్టు వెనక పుట్ట లోంచి వచ్చిన గండుచీమలు తనని తప్పుకొని తిరుగుతున్నాయి. మళ్ళీ వాన ప్రారంభమైంది.

నాగులు పుస్తకం తెరిచాడు. సన్నగా చినుకులు చెట్టు కొమ్మల్లోంచి తన మీద పడుతున్నాయి. ఇంతలో ఎడంవేపుగా వెళుతున్న లారీ సడన్‌గా ఆగింది. డ్రైవర్ తనని కేకేస్తున్నాడు. నాగులు దగ్గరికి వెళ్ళాడు. కళ్ళెగరేస్తూ అడిగాడు డ్రైవర్ సాయిబు.

"సరుకు దొరుకుద్దా. . . ఈ ఊళ్ళో?"

తనకు తెలియదన్నాడు నాగులు. సాయిబు విసుక్కుంటూ అటు నుంచి గోనె పట్టా గూడులో వస్తున్న ఎరుకలాడు చూడకుండా నడుస్తూంటే హారనేస్తూ వెళ్ళిపోయాడు.

ఎరుకలాడు చంకలో పిల్లని కిందికి దించి దూరంగా చెట్టుకింద కూర్చోపెట్టి అవతల ఫర్లాంగు దూరంలో ఉన్న ఉసిళ్ళపుట్ట దగ్గరి కెళ్ళాడు. నాగులు ఆలోచనలు ఎరుకలాడి మీదే ఉన్నాయి. గోచీ మాత్రమే పెట్టుకొని తుమ్మ మొద్దులా ఉన్నాడు. వాడా పుట్టలోంచి ఉసిళ్ళని దీపం కాంతితో లాగి, ఉప్పూ కారంతో వేయించుకొని పెళ్ళాం పిల్లలతో బాటు ముసురులో ముసుకుల్లా తింటాడు.

నాగులు ఆలోచన పుస్తకం మీదికి రాబోతూ ఆగింది. అంతే! పుస్తకం గాలికి ఎగిరింది. ఆ మరుక్షణం తను ఎత్తిన చేతుల్లో ఎరుకలాడి పిల్ల! ఫియట్ స్వరుమంటూ ఆగింది. నాగులు

పిల్లని గుండెలకదుముకొని, వెన్నెమీద చెయ్యి వేశాడు. కారులోంచి కంగారుగా అతను దిగాడు. క్షణంలో ప్రమాదం తప్పింది. కారులోని వ్యక్తి వీళ్ళ దగ్గర కొచ్చి పరీక్షగా చూశాడు. అతను కోపంగా చూశాడు. అతడు కృతజ్ఞతగా చూస్తూ చిల్లర నోట్లు చేతిలో పెట్టాడు. ఏవో పిలుస్తున్నట్లు చూసుకొని కారు స్టార్ట్ చేశాడు గబగబా.

తిరగొచ్చిన ఎరుకలాడు గోనెపట్టా చుట్టి పిల్ల కోసం కళ్ళెర్ర చేస్తున్నాడు. నాగులు చంకలో పిల్ల ఎక్కి ఎక్కి ఏడుస్తూ ఉంది. నాల్గయిదు రూపాయల నోట్లు చేతులు మారింది. ఎరుకలాడు వెకిలిగా నవ్వుతూ ఎత్తుకొన్నాడు. అరిచేయిన ముట్ట చూపించి, అగ్గిపెట్టె ఉండాలన్నట్టు సైగ చేశాడు. లేదని యాంత్రికంగా తల ఆడించాడు నాగులు. గోనె గూడ కింద పిల్లని భద్రంగా పెట్టుకొని ఎరుకలాడు గూడెనికి వెళ్ళిపోయాడు.

నాగులు ఎడంచేతి గుప్పిట అంత చలిలోనూ చిరుచెమట పట్టింది. దానిలో ఆ కారు వ్యక్తి ఇచ్చిన చిల్లర నోట్లు. పుస్తకం మాట మరిచిపోయి ఇంటికి పరుగెత్తాడు నాగులు.

* * *

చేతినిండా టిఫిన్ పొట్లాలు పట్టుకొని లోపలి కొచ్చాడు నాగులు. తండ్రి అప్పుడే వచ్చాడు కాబోలు — వంకికి చొక్కా తగిలిస్తున్నాడు. తల్లి, చెల్లెలు నీరసానికి తట్టుకోలేక పడుకొన్నారు.

"ఎక్కడైనా కూలి దొరికిందా?" నీరసంగా అడుగుతూంది తల్లి.

గోవిందయ్య మాట్లాడలేదు. నాగులు పొట్లాలు విప్పి చెల్లెల్ని లేపి కూర్చో బెట్టాడు.

"రత్నా! చూడు నీకోసం ఏమి తెచ్చానో!"

వాలిపోతున్న కళ్ళని ఎత్తి చూసిన పసి ముఖంలో కాంతి వచ్చింది.

"అమ్మా! మీ రిద్దరూ కూడా తినండి. సరుకులు తెచ్చేను, వంట చేద్దువుగాని."

దుర్గమ్మ లేచి గోవిందయ్యకిచ్చింది. గోవిందయ్య అందుకోంటూ అడిగాడు:

"నీకు డబ్బు లెక్కడివిరా?"

"దొంగతనం చేసి మాత్రం తీసుకు రాలేదు." గోవిందయ్య వింతగా చూశాడు.

"పొద్దుట్నుంచి నీకు, నాకు కూలీ లేదు. మరి?"

"ఎవరో పుణ్యాత్ముడు నే చేసిన సాయానికి ఏదో ముట్టచెప్పాడు." నిర్లక్ష్యంగా అన్నాడు.

"ఏ ఎదవపని చేస్తే నీకు ముట్ట చెప్పాడు?" నాటి నిజమ అప్పుడికి అంచనా వేసి గోవిందయ్య అనుమానంగా చూశాడు నాగుల్ని.

తండ్రి ధోరణికి ఉడుకెత్తిపోయిన నాగులు కోపంగా అన్నాడు:

"తింటే తినండి, లేకపోతే మానేయండి. అడుక్కుతిన్నా అన్నం పెట్టని దేశంలో దొంగతనం చేసినా తప్పులేదంటాను."

"నువ్వు దొంగవనుకో, ఏడ్చి ఏమలా చేసి మమ్మల్ని సిగ్గుపడేట్ట్లు చేద్దు!"

"నీ అర్థంలేని అనుమానంతో చంపక. నిన్నట్నుంచి ఆకలితో చస్తున్న అమ్మనీ, దాన్నీ ఈ కాస్త తిని ప్రాణం నిలుపుకోనీయ్. ముసల్లో కూలి దొరక లేదని నువ్వూ నేనూ ముడగదీసుక్కూర్చుంటే పొయ్యిలో పిల్లిని చూస్తూ వాళ్ళెంతసేపు కూర్చుంటారు?"

గోవిందయ్య తన సంపాదననే సవాల్ చేస్తున్న కొడుకుని సూటిగా చూశాడు. ఆ చూపులకి నాగులు వెర్రికోపం తెచ్చుకున్నాడు.

"నీ అసమర్థతతో ఇన్నింతవరకూ తెచ్చావు. నన్ను చదువునుంచి తప్పించావు. ఇంతా చేసి నా సంపాదన ఈ రోజు నీకు దొంగ సంపాదనై పోయింది. మమ్మల్ని కన్న నిన్ను చూసి సిగ్గుపడుతున్నాను."

గోవిందయ్య కోపంగా లేచి నాగులు చెంప ఛెళ్ళుమనిపించాడు. నాగులు విసురుగా లేచాడు.

"సంపాదన లేకపోయినా ఈ పాడు కొంపలో అన్నమానం గొం" అని కొడుకుని పక్కకి లాగింది దుర్గమ్మ. తల్లిని విసురుగా విదిలించుకొని నాగులు బయటికి వెళ్ళిపోయాడు. గోవిందయ్య ఛీత్కారం చేస్తూ చతికిలబడ్డాడు.

* * *

నాగులు సెంటర్లో కొచ్చాడు. పోతురాజుగాడు నాగుల్ని చూసి పిలిచాడు.

"ఏంరా! పనుల బాగుందట్రా?"

పుస్తకం గుర్తొచ్చిన నాగులు యథాలాపంగా అన్నాడు:

"బాగానే ఉందిరా... రే పిస్తాన్లే."

"ఏం పని లేకపోతే రైల్వేస్టేషన్‌దాకా పోయిరారా రవీ దిచ్చొచ్చాను. పార్సిల్లో డిటెక్టివ్ పుస్తకాలొచ్చాయి. ఏంటి, ఎల్తొస్తావా? కాఫీ తాగుదాం."

సరేనంటూ స్టేషన్‌కి దారి తీశాడు. అక్కడ కనిపించిన మిలటరీ వాళ్ళు నాగులు జీవితాన్నే మలుపు తిప్పారు.

★

### అంతరం

సాధారణంగా చూస్తే స్త్రీ ప్రకృతి పురుషుని కన్న తక్కువదిగా కనిపిస్తుంది. కాని, లోతుగా ఆలోచిస్తే బహువిధాల పురుషునికన్న స్త్రీ ఆధిక్యమే ఎక్కువ.

— లార్డ్ గ్రెవిల్

★

తెల్లవారితే దీపావళి. ఇన్నేళ్ళ తరవాత తల్లిని, చెల్లెల్ని చూడాలని వస్తున్నాడు సోల్జర్ నాగులు. ఇల్లు సమీపిస్తున్న కొద్దీ ఎలాంటి పరిస్థితులు ఎదుర్కోవలసి వస్తుందోనని భయపడుతూ అరడుగుల మనిషీ నీరసించిపోతున్నాడు.

లోపల చీకటి ఉంది. వెలుగుని చూసే అవకాశం లేని గోవిందయ్య నీరసంగా కదిలాడు — "ఎవరూ?" అంటూ. నాగులు చాలా ప్రయత్నం చేసి "నాన్నా" అన్నాడు. బిగుసుకున్న గొంతు గుర్తుపట్టలేక రెండు క్షణాలాలోచించి సంబరంగా అన్నాడు: "నాగులూ!"

నాగులు మోకాళ్ళ మీద వంగి తండ్రి ఒళ్ళో తల పెట్టుకున్నాడు. గోవిందయ్య మాటల కందని ఆప్యాయతతో నాగులు తల నిమురుతూ ఉండిపోయాడు. శరీరమంతా తడిమిచూశాడు.

"ఎంతవాడి వయ్యావురా, నాగులూ!"

"అమ్మేది, నాన్నా?"

"వస్తుందిరా" అన్నాడు సగం బాధగా, సగం సిగ్గుగా.

"ఎక్కడి కెళ్ళింది?"

తల్లిని చూడాలని తహతహలాడిపోతున్నాడు నాగులు. మౌనంగా ఉన్న తండ్రిని రెట్టించి అడిగాడు.

"ఏం, నాన్నా?"

చెప్పలేక చెప్పలేక చెప్పాడు గోవిందయ్య.

"పాచిపనికి వెళ్ళింది."

చిత్తరపోయాడు నాగులు.

ఒకళ్ళు చెప్పక్కర్లేకుండానే తెలుస్తున్న పరిస్థితులు చూస్తూ నీళ్ళుకారిపోతున్నాడు నాగులు.

"రత్నకూడా వెళ్ళిందా?"

"వెళ్ళిందిరా. . . అత్తారింటికి."

"ఎప్పుడూ?" ఆనందంగా అడిగాడు.

తండ్రి మాటల్లో విష్కారం నాగులు పట్టించుకోలేదు.

నాగులుకి అప్పటి కప్పుడు వెళ్ళి రత్నని చూడాలనిపించింది.

"వెలుతూ. . . వెలుతూ. . . నా కళ్ళు తీసుకుపోయింది. పాపం! మీ అమ్మ కష్టపడుతోంది."

"పోనీలే, నాన్నా. అదేం చేసిందని? ఎలా కర్మ. అది సుఖంగా ఉంటోందా?"

"ఎవ రడిగారు?"

కొడుకుని చూసి తల్లి బొమ్మలా నిలబడిపోయింది.

"అమ్మా!" అంటూ నాగులు తల్లిని పట్టుకొన్నాడు.

చెట్టంత కొడుకుని చూసుకొని మురిసిపోయింది తల్లి. నాగులు ముఖమంతా ముచ్చటపడుతూ నిమిరింది.

"ఎప్పుడు వచ్చేవురా, నాయనా?"

"ఇప్పుడేనమ్మా! ఏమిటమ్మా ఇలా అయిపోయా రిద్దరూ?"

"ఏమిటో, తండ్రీ! ప్రాణాలున్నాయి కనక బలవంతంగా చావలేక, ఏదో ఈడుస్తున్నా మీ బండిని. కర్మ కాకపోతే శుభమా అని పెళ్ళితో పెట్రోమాక్స్ లైటుకి గాలి కొడుతూంటే ఎగసిన మంటలు కళ్ళ కంటుకోవడ మేమిటి? కళ్ళు పోవడ మేమిటి, చెప్పు? ఆ రోజు నుంచి రోజులు మరీ గడ్డుగా ఉన్నాయి. ఓపిక ఉన్నా, లేకపోయినా ఏవో నాలుగు కూలిగింజలు తెచ్చేవాడు. ఇప్పుడు నేనే వాటి కోసం వెళ్ళవలసి వస్తూంది. పద, ముఖం కడుక్కుందువు గాని" అంటూ నిట్టూరుస్తూ లోపలికి నడిచింది.

ఆ తరవాత కొడుకు ఉన్నాడని విశ్రాంతి కాబోలు గోవిందయ్య ఆత్మ పరమాత్మను వెతుక్కుంటూ వెళ్ళిపోయింది.

వచ్చిన నాలుగు రోజులకే తండ్రిని పోగొట్టుకోవడం—గట్టి దెబ్బే తగిలింది నాగులుకి.

చెల్లెలు కోసం కబురు చేశాడు. కాని, అత డాశించినట్లు రత్న రాలేదు. కారణం అత్తగారే ననుకున్నాడు. అత్త వారింట్లో రత్న అవస్థలు ఊహించుకొని చాలా బాధ పడ్డాడు నాగులు. తల్లి మంచాన పడింది. తన దగ్గర మిగిలిన డబ్బుతో నాగులు మందులూ అవీ తెచ్చి ఎంతో జాగ్రత్తగా తల్లిని కాపాడుకొన్నాడు. తల్లి లేచి తిరగడం మొదలెట్టాక నాగులు ప్రయాణమయ్యాడు.

తల్లడిల్లిపోతూ ఎంతో ప్రతిమాలుకుంది తల్లి.

"నే నొక్కదాన్నే ఎలారా బతకడం? రత్న దగ్గరి కెళ్ళి ఉండలేను. నువ్వు

నా కొక్క పైసా ...'' కుంటాడు సూటుబాబు కాలు పట్టుకొన్నాడు.

సూటుబాబు కుంటాడి చేతిని విదుల్చుకొని, జేబులోంచి చెయ్యి తీసి, మడత నోటుని కుంటాడి దోసిట్లో పడేశాడు. బస్సు లేపిన దుమ్ము కుంటాడి కళ్ళలో పడింది. కళ్ళు మూసుకుని తన పెన్నిధి ఆ బస్సుతో పోతుందా అన్నట్లు గుప్పిట మూశాడు. పెళుసుగా తగిలింది. కంట్లో నలుసులు గుచ్చుకుంటూంటే ఆర్చి, ఆర్చి చూస్తూ గుప్పిట తెరిచాడు. కళ్ళలో నలుసులు కొలకుల్లోకి వెళ్ళిపోయి, దాన్ని కళ్ళు కుద్దుకొమ్మన్నాయి.

దాన్ని అటూ ఇటూ అద్దుకొని మళ్ళీ చూశాడు. మడత విప్పి చూసి, చుట్టూ చూశాడు. దాన్ని చూస్తూ భోరున ఏడ్చాడు.

వెర్రిగా నవ్వుతూ తనలోనే అనుకొన్నాడు:

'ఏడవనాయాల. ఏడుస్తా వెందుకురా. ...నీ బతు కింతే... ఉన్నప్పు డెడిసీ, లేనప్పు డెడిసీ... ఛీ ఛీ! రాజాలా పో ... పానకాలు అన్నపూర్ణా హోటల్లో నీ ఆకలి తీర్చుకో...

'అయ్యో, డొక్కేది...'

కుంటాడు ఆవేశంతో నగానికి పైగా లేచి, అలవాటు లేక కూలబడ్డాడు. గబగబా దేక్కుంటూ వెళ్ళి డొక్కుని అందుకొని, దానిని అసహ్యంగా చూసి, సిమెంట్ బెంచికేసి కొట్టాడు.

''ఈ నాయాళ్ళు కెవ్వళ్ళకీ తెలియదు ... నా కడుక్కు తినే గతి లేదని. ..''

ఆదరా బాదరా పీరుసాయిబు సోడా బండి దగ్గరి కెళ్ళి, దాన్ని పట్టుకొని పైకి లేచాడు. బరువుకి సోడాబండి ముందు పైకి లేచింది.

''సోడాలున్నాయి. .. బాడఖా. .. పగుల్తాయి. ..'' కసిగా తిట్లాలను కొంటున్న సాయిబుని, ''పగుల్తే ఏంలే ... నువ్వూ నేనూ ఒకట్లె పోతాం'' అంటూ ఆపాడు.

''ఆఁ. ..'' అంటూ నోరు తెరిచాడు పీరుసాయిబు.

''ఆఁ. .. అన్నపూర్ణా హోట లెక్కడుందన్నావు?''

'పిడికి దిమాఖ్ఖరాబయింది ... బల్‌కుల్ కరాబైంది' అనుకొంటూ కర్ర తీశాడు.

'కాలు సరిగా ఉంటే ... సోడాసీసా పీడి బుర్రమీద టెంకాయలా కొడుదును' అనుకొంటూ పళ్ళు కొరుకుతూ హోటల్‌వేపు సాగాడు.

పానకాలు పొట్ట గల్లాపెట్టెకి తగులుతూంటే, బిల్లులు గుచ్చుతూ, తిరుగు పైసలు విసురుతున్నాడు. పానకాలుకి




ఆ ఊరి నీళ్ళు అంతగా పడకపోయినా బాగానే ఊరాడు. సిటీలో తను పెట్టదలచిన బోర్డింగ్ అండ్ లాడ్జింగ్‌లో ఎన్ని గదు లుండాలా అని ఆలోచిస్తున్నాడు.

''బాబూ... శనివారం, బాబూ... ఒక్క పైసా వెయ్యండి'' అన్న మాటలు విని పానకాలు ఆ రోజు బిచ్చగాళ్ళ కెయ్యవలసిన నయాపైసలుంచిన గ్లాసు లోంచి పైసా తీశాడు.

ఇంతలో కుంటాడు అతి ప్రయత్నం మీద మెట్లెక్కుతూ కనిపించాడు.

పానకాలు పైసా విసిరెయ్యబోయి, కుంటాడిని చూసి పైసా తిరిగి గిన్నెలో వేస్తూ, ''పొద్దున్నే కదరా వేశాను నీకు? గాడిదకొడకా! మళ్ళీ వచ్చావు. .. పో పో ... అవతలికి పో. ..'' అన్నాడు.

బలమంతా కూడదీసుకుని ఎక్కిన కుంటాణ్ణి చూసి పానకాలు లేచాడు.

''ఏట్రా. .. ఎక్కడి కొస్తున్నావ్ ... చెప్పేది నీ క్కాదూ. .. పో పో ..''

కుంటాడు తీవ్రంగా చూశాడు. పానకాలు అలవాటు ప్రకారం అందుబాట్లో ఉన్న నీళ్ళగ్లాసు అందుకొన్నాడు.

''గ్లాసక్కడ పెట్టి అన్నం పెట్టమని ఆర్డరేయ్'' అంటూ బల్లమీదికి నోటు విసిరాడు. పానకాలు బిత్తరపోయి నీళ్ళగ్లాసు బల్లమీద పెట్టాడు.

కౌంటరు ముందు కూలబడి, ''ఏం దట్టా జూస్తా. .. ఆకెయ్యమను'' అన్నాడు.

''నీ లాంటి అడుక్కుతినే వాళ్ళ క్కాదురా. .. ఈ హోటల్. ..'' అరిచాడు.

''డబ్బుల్లేక నేను అడుక్కుతిన్నాన్రా ... అందరిలాగే నేనూ డబ్బిచ్చాను. బల్లమీద వద్దులే. .. కింద వెయ్యమను ఆకు. .. నా ఆకలి తీర్చు. తరవాత మాట్లాడు.''

బల్లమీదున్న నోటుపై ఐరన్ స్టాండ్ పెట్టి గట్టిగా అరిచాడు పానకాలు.

''ఎక్కడిదిరా ... నీ కీ నోటు?''

''ఎక్కడిదైతే నీ కెందుకు?... నా కన్నం పెట్టు...''

''నీకు పెట్టేది అన్నం కాదురా, పోలీసోళ్ళ లాఠీదెబ్బలు'' అంటూ ఫోనెత్తి రింగ్ చేశాడు.

''దొంగ గాడిదకొడకా. .. దొంగతనం చేశావ్రా. ..''

నాగులు అవాంతరం లేచాడు. అక్కడ ఫ్లవర్‌వాజ్‌గా పెట్టిన ''వాట్ 69'' మూతిని చేత్తో పట్టుకొని బల్లకేసి కొట్టాడు. పగిలిన సీసా తన చేతుల్లో ఉంది.

''హలో... హోటల్ ప్రొప్రయిటరు పానకాలుని. ఇన్‌స్పెక్టరుగారూ. .. త్వరగా రండి. .. హలో. ..''

నాగులు పగిలిన సీసాని పానకాలు గుండెల్లో పొడిచి కసిగా అటూ, ఇటూ తిప్పాడు. చుట్టూ ఉన్న జనం ఈ హఠాత్పరిణామాన్ని ఊహించలేక పోయారు.

పానకాలు అరుస్తూ రిసీవర్ వదిలేసి కుర్చీలో కూలబడ్డాడు. అప్పటికీ ఆవేశం చల్లారని నాగులు అరుస్తున్నాడు.

''నువ్వు దొంగవిరా ... కల్తీ డబ్బు కొట్టొంచి వచ్చి హోటలు పెట్టావు. ఊరికే అన్రా ... దొంగకి దొంగబుద్ధి, సంజకు సంజబుద్ధని. ఇవి చాల దను కొంటున్న మువ్వూ, నీ పెళ్ళాం అక్రమంగా సంపాదిస్తున్నార్రా ...''

జీవు వచ్చేసింది.

''బాబూ, నే దొంగని కాదు. డబ్బిచ్చి అన్నం పెట్టమంటే ... యీడు దొంగతన మంటగట్టాడు. డబ్బుల్లేనప్పుడూ పెట్టడు, డబ్బు లున్నప్పుడూ పెట్టడు. ఇంక పెట్టేదెవరికి ... డబ్బుకా?

''పొద్దున నేనొచ్చి మంచిని ళ్ళడిగితే, ఒక పైసా గిరాటేసి పొమ్మన్నాడు. వీని ముందు అడుక్కుంటూంటే నా మీద చన్నీళ్ళు మార్చి వేణ్ణీళ్ళు, వేణ్ణీళ్ళు మార్చి చన్నీళ్ళు పోసి, నన్నిక్కణ్ణుంచి తరిమాడు. డబ్బు తెచ్చిన నన్ను ఇప్పుడూ అలాగే అంటున్నాడు. నాకు దొంగతనం అంటగట్టాడు. ఆ బాధకి నే నాగలేను.

''చిన్నతనంలో ... నన్ను దొంగన్న మా అయ్యను తిట్టానని, నన్నెళ్ళ గొట్టాడు. దొంగతనమంటే నాకు లోత ... అది నా ...'' దగ్గరి కొస్తున్న ఇన్‌స్పెక్టర్‌ని చూసి ఆగాడు.

''ఇనస్పెక్టరు గారూ ... నే చెప్పేది పూర్తిగా వినండి. ఒకప్పుడు దొంగని పట్టబోయిన నన్ను యీడిలాంటి జనం దొంగని చేశారు. నన్నడుక్కుతినేవాణ్ణి చేశారు. బాబూ ..., అసలు నేను మిలిటరీ పోల్జర్ని ... నిన్న వాళ్ళందరూ నన్ను వెర్రాణ్ణి చేశారు. బస్టాండ్‌లో దేవుడితో నా గోడు చెప్పుకుని ఏడుస్తూంటే .. ఆ దొర... నా కేశాడు. దాన్ని చూసి మురిసిపోయాను. హాయిగా ఆకలి తీరా తిందామనుకున్న నన్ను మీ కప్పజెప్పాడు. నాకు చేసిన దానానికి బుజావు లేదు. కాని, ఆ నోటు నా సొంతం'' అంటూ బల్లమీదున్న వంద రూపాయల నోటు అందుకొని దాన్ని చింపేస్తూ అన్నాడు:

''అడుక్కుతినే వాడి చేతిలో ఉంటే నీకు విలువ లేదు. మరెవరి చేతుల్లో ఉన్నా నీ కెంతో విలువ! నువ్వు నా స్వంతం ... నిన్నెవరికీ దక్కనీయను.''

నాగులు ధోరణి ఇన్‌స్పెక్టర్‌కి అర్థం కాలేదు. అక్కడున్న వాళ్ళకీ అర్థం కాలేదు. అలా తనవైపే చూస్తున్న వాళ్ళందరి ముఖాల్లోకి నాగులు చూశాడు.

తను సహించని, తన రక్తంలో లేని దొంగతనం అంటగట్టిన పానకాలు కుర్చీలో ఎప్పుడు కళ్ళు తేలవేసిందీ చూడ లేదు. ఇన్‌స్పెక్టర్ ముందు కొస్తున్నాడు.

''నేను దొంగని కాదు ... దొంగని కాదు... దొం ... గని ... కా ... దు!'' నాగులు పిచ్చిగా అరుస్తూ కూలబడ్డాడు.

అక్కడున్న వంద నోటు ముక్కలు ఒక్కటిగా చేరి సాక్ష్యం చెప్పలేదు. నాగులు ఆకలిని శాశ్వతంగా తీర్చామన్న సంతోషంతో కదిలాయి.

అతని ఆకలి, ప్రాణం కలిసిన గాలిలో ఆనందంగా ఎగిరాయి.